83)శ్రీ

ప॥ ఏటిమాట లివి విన నింపయ్యీ్యానా మది- । నేటవెట్టి దాసుడౌ టిదిసరియా ॥

చ॥ జీవుడే దేవుడని చెప్పుదురు గొందరు । దైవముచేతలెల్లా దమ కున్నవా ।
ఆవల గొందరు కర్మ మది బ్రహ్మ మందురు । రావణాదు లవి సేసి రతికెక్కిరా ॥

చ॥ మిగుల గొందరు దైవమే లేదనెందురు । తగ నీప్రపంచమెల్లా దనచేతలా ।
గగన మతడు నిరాకార మందురు గొంద- । రెగువ బురుషసూక్తమెఱగరా తాము ॥

చ॥ యెనిమిదుగుణములే యితని వందురు గొంద- । రనయము మిగిలిన వవి దమవా ।
యెనయగ శ్రీవేంకటేశ్వరుదాసులై । మనుట నిత్యముగాక మరి యేమినేలా ॥